జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 3 ఆగస్టు 2026
పేజీలు : 8



# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం




- డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్
- సామాజిక న్యాయం, మహిళా ప్రాధాన్యతతో మండల కమిటీల ఏర్పాటు
- పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు
- ఆగస్టు 15 లోగా కమిటీల ప్రక్రియ పూర్తి కావాలి

# వెల్గికి వంతెన ఎప్పుడొస్తుందో..?

- వర్షాకాలంలో ఒర్రెవాగు దాటాలంటే భయం.. భయం
- నిధులు మంజూరైనా కదలని పనులు.. ఏటా అవస్థలు
- వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్






# కార్మిక చట్టాల సవరణలు కార్మిక వర్గానికి ప్రమాదకరం

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్
- మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఘనంగా ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలు
- కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలపై విమర్శలు
- కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లు దేశంలోని కార్మిక వర్గ హక్కులకు తీవ్ర ప్రమాదమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ అన్నారు. మంచిర్యాలలో నిర్వహించిన ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లడారు . మహాసభను విజయవంతం చేసిన సింగరేణి, అంగన్‌వాడీ, సివిల్ సప్లై, ఇతర రంగాల కార్మికులకు, ప్రతినిధులకు ఆయన విప్లవ అభినందనలు తెలిపారు. దేశంలో సుమారు 54 కోట్ల మంది కార్మికులు ఉన్నప్పటికీ వారి హక్కులను, సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వందేళ్లకు పైగా కార్మికుల పోరాటాలు,

## పరుగులో ఖానాపూర్ డాక్టర్ కిరణ్ కుమార్ రికార్డ్



**ఖానాపూర్ ఆగస్టు 2( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ సైక్లింగ్ క్లబ్ నిర్వాహకుడు స్థానిక డాక్టర్ ఐలనేని కిరణ్ కుమార్ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖానాపూర్ పట్టణం నుండి నిర్మల్ జిల్లా కేంద్రం వరకు 32 కిలోమీటర్లు మూడు గంటల్లో పరిగెత్తి చేరుకున్నారు 32 కిలోమీటర్ల పాటు కేవలం 3 గంటల్లోనే పరుగు చేయడం యువతకు స్ఫూర్తిగా నిలిచారు ఆరోగ్యమే మహాభాగ్యం అన్న చందంగా వ్యాయామం యోగా ఆసనాలతో పాటు సైక్లింగ్ రన్నింగ్ కూడా భాగమేనని అన్నారు స్నేహితుల దినోత్సవ సందర్భంగా యువత అనవసర వ్యసనాలపై పరిగెడకుండా ఆరోగ్యం కోసం భౌతికంగా పరిగెత్తి శరీరాన్ని ఉత్సాహభరితంగా మలుచుకోని ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ కిరణ్ కుమార్ యువతకు పిలుపునిచ్చారు

## కష్టకాలంలో స్నేహితులకు అండగా ఉంటాం



**దిలావర్ పూర్ , ఆగష్టు 2,( ప్రజా జ్యోతి).** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన 1999--2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ స్నేహబంధాన్ని మరోసారి చాటుకున్నారు. సహ విద్యార్థిని సంయుక్త భర్త ఇటీవల మృతిచెందడంతో ఆమెకు అండగా నిలిచేందుకు రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, కష్టకాలంలో స్నేహితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో సంయుక్త కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

## వాగ్దరిలో లబ్ధిదారునికి 'నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్' చెక్కు అందజేత



**నేరడిగొండ ఆగస్టు 02( ప్రజా జ్యోతి ):** వాగ్దరి గ్రామపంచాయతీ పరిధిలో 'నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్' కింద మంజూరైన రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారురాలు గేడం సుశీల కు సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్ మరియు ఉపసర్పంచ్ సోయం లక్ష్మణ్ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇటువంటి పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిస్క వెంకటరమణ, రేషన్ డీలర్ గోబీ, వార్డు మెంబర్లు, ఐకెపి వివో ఏ జాదవ్ రామారావు మరియు గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**భాసర ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** ముధోల్ నియోజకవర్గంలోని భైంసా పట్టణంతో పాటు కోతుల్‌గావ్, బెజ్జూర్, మేధన్‌పూర్, కుంటాల గ్రామాల్లో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే రామారావు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గూబాలించిన గులాబీ దళం

**గుడిహత్నూర్ తాజా మాజీ బీజేపీ మండల అధ్యక్షులు, ప్రముఖ నాయకుల బిఆర్ ఎస్ లో చేరిక**

**జిల్లా అధ్యక్షుల సొంత మం డ లంలో బీజేపీకి రాజకీయ ఎదురు దెబ్బ**

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ నాయకత్వంలో భారీ చేరి కలు**

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బి ఆర్ఎస్ పార్టీ కార్య నిర్వా హక అధ్యక్షులు కేటీఆర్**



**"గుడి హత్నూర్, ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)** మండలంలో బీజేపీ పార్టీకి ఎదురు దెబ్బ, కేంద్రంలో అ ధికారంలో ఉన్న పార్టీపై విశ్వాసం కోల్పోయిన తాజా, మాజీ మండల అధ్యక్షులు, ప్రముఖ నాయకులతో పాటు పలువురు నాయకులు ముకుమ్మాటిగా స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా అధ్యక్షుల సొంత మండలంలోనే బీజేపీ బలహీన పడటం పార్టీ నాయకులు బిఆర్ ఎస్ పార్టీలో చేరడం ఆ పార్టీ వైఫల్యానికి నిదర్శ నం. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకత్వాన్ని విశ్వ సిస్తూ భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఆది వారం బీ ఆర్ ఎస్ లో చేరా రు. బీ ఆర్ ఎస్ కార్యనిర్వా హక అధ్యక్షులు కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీ తీర్థం పుచ్చుకున్న నాయకులు మా ట్లాడుతూ తెలంగాణ అభి వృద్ధి, ప్రజా సంక్షేమమే ల క్ష్యంగా మరింత బలంగా ముందుకు సాగుతాం అని తెలిపారు. బి ఆర్ ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ పార్టీ గుడిహత్నూర్ మండల అధ్యక్షులు కేంద్రే శివాజీ, మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ జాడి సుభాష్,ఉప సర్పంచ్ సుశీల్, మం డల ఉపాధ్యక్షులు కరాడ్ రవి, ముర్కుటే వినోద్, బూ త్ అధ్యక్షులు జగదీష్, విక్కీ కేంద్రే, చంద్రగిరి శేఖర్, బి జె వైఎం నాయకులు బక్వాడ్ ఆకాష్, నీతేష్, గోరక్షక్ జిల్లా అధ్యక్షులు శశి కిరణ్, విష్ణు, బాల్వంత్, నాయకులు కేం ద్రేనీతేష్, మహేష్, మాజీ సర్పంచ్ జంగుపటేల్, మారుతీ, క్రిష్ణ, బాలాజీ, దర్బార్ సింగ్, గిత్తే అజయ్ పాటిల్, విట్టల్ తదితరులు ఉన్నారు.

## 9న యువ సమ్మేళనం గోడ ప్రజల ఆవిష్కరణ

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఖానాపూర్ శాఖ వెల్లడి**



**ఖానాపూర్ ఆగస్టు 2( ప్రజా జ్యోతి )**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖానాపూర్ పట్టణం లో హిందూ యువ సమ్మేళనం కార్యక్రమం తలపెట్టింది ఈ సందర్భంగా ఖానాపూర్ పి ఆర్ టి యూ భవన్ లో హిందూ సంఘాల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ నెల ఆగష్టు 9 తేదీన ఆదివారం సి ఎమ్ రావ్ గార్డెన్ లో యువ హిందూ సమ్మేళనశీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందూ యువ సమ్మేళనం సమితి నాయకులు అడిదెల శరత్,కట్కం మణి చరణ్,బక్కశెట్టి కార్తీక్,బక్కశెట్టి రవి, అన్నారు. కార్యక్రమంలో భాగంగా హిందూ యువ సమ్మేళనం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళనశీ సమితి నాయకులు మాట్లాడుతూ ఎక్కువ శాతం యువకులు ఉన్న దేశం మన భారత దేశం అని దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని అన్నరు. కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా కదిలి ఒక హిందువుగా కదలి వచ్చి ఈ యువ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఖండ కార్యవాహ తుమ్మన్న పల్లి సంకేత్ వర్ధన్,ధర్మ జాగరణ జిల్లా సంయోజక్ పదాల ప్రభాకర్,సద్భావన టోలీ నాయకులు కొండాడి గంగారావు,హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంత్రరాజం సురేష్,భజరంగ్ దళ్ జిల్లా నాయకులు కాశవేణి ప్రణయ్, ఖానాపూర్ భజరంగ్ దళ్ నాయకులు రాజ శేఖర్,హిందూ వాహిని నాయకులు కుంచపు తరుణ్,వివిధ గ్రా మాల హిందూ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2010-11 ఎస్ఎస్సి ఉర్దూ మీడియం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం.



**ఖానాపూర్ ఆగస్టు 2( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2010-11 సంవత్సరంలో ఉర్దూ మీడియం పదవ తరగతి పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం సీఎం రావు గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది ఈ సందర్భంగా విద్యను బోధించిన గురువులకు పూలమాలలతో, శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. 15 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలవడం ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఆనాటి స్మృతులను గుర్తుచేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. మిత్రులంతా ఒకచోటకు చేరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. విద్యార్థులలో ఇటీవలే మెట్ పెల్లి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలుగా ఎన్నికైన షాద్మా రైస్ ను ఖానాపూర్ పట్టణంలోని జర్నలిస్టుగా సేవలందిస్తున్న షేక్ పర్వేజ్ ను తోటి మిత్రులు ఘనంగా సత్కరించారు. అనంతరం మిత్రులందరూ తమ కష్టసు ఖాలలో పాలుపంచుకుంటూ ఇకపై కూడా ఎల్లవేళలా కలిసి ఉండాలని నిశ్చయించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు షౌకత్, జాఫర్, అథర్ ,నజాం గౌస్, రవీందర్, లక్ష్మణ్, ఉపాధ్యాయినిలు తహేనీయత్ జబీన్, నాజ్రీన్ యాస్మిన్, ఆసియా, షబానా విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

### గౌడ కులానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆగస్టు 18 లోపు అమలు చేయాలి

### లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం

### మోకుదెబ్బ జాతీయ అధ్య క్షులు అమర వేణి నర్సాగౌడ్

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 2(ప్రజా జ్యోతి)** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టి, గౌడ కులానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఆగస్టు 18లోగా అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని మో కు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమర వేణి నర్సాగౌడ్ హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్ లోని లోతు కుంట (బాలసాని సురేష్ గౌడ్ హైకోర్ట్ న్యాయవాది కార్యాలయం)లో గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ)జాతీయ పోలీట్ బ్యూరో సమావేశం నిర్వహించా రు.ఈ సమావేశంలో పోలీట్ బ్యూరో సభ్యులు మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ పోలీట్ బ్యూరో సభ్యులు రాగుల సిద్దిరాములు గౌడ్, కొండాపురం బాలరాజ్ గౌడ్, ఎవి.బాలేషం గౌడ్ బాలసాని సురేష్ గౌడ్, ముత్యం నర్సింలు గౌడ్, కేసరి ఆంజనేయు లు గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, మహారాష్ట్ర ఇంచార్జీ కదిరే ఆంజనేయులు గౌడ్‌లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రక టించిన మేని ఫెస్టోలో గౌడ కులస్తులకు ఇచ్చిన హామీల ను 30 నెలలు గడిచిన రా ష్ట్ర ప్రభుత్వం అమలు చే యడంలో పూర్తిగా విఫలం ఐయ్యిందని అన్నారు. వాటిని పాపన్న జయంతి ఆగష్టు 18 లోపు అమలు చేయాలి డిమాండ్ చేశారు. ఆగష్టు 18 న జనగామ జిల్లాకు పాపన్న జనగామ జిల్లాగా నామకరణ చేసి ఇచ్చిన హామీ లు అమలు చేయాలి అన్నారు. లేనట్లయితే ఆగష్టు 24 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గీత కార్మికులకు టిసిఎస్,టి ఎఫ్ టి లైసెన్సులను వెంటనే రిని వల్ చేయాలని కోరారు. లై సెన్సులు లేక తాటి చెట్లపై నుంచి పడి మరణించిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషి యా, బీమా, సంక్షేమ పథ కాలు అందడం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. దరఖా స్తు చేసుకున్న గీత కార్మికు లకు 30 రోజుల్లోగా లైసెన్సులు జారీ చేసే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మద్యం (బ్రాందీ) దుకాణాల్లో 50 శాతం లైసెన్సులను గౌడ సమాజానికి కేటాయించాలని, జి.ఓ. నెం.560ను పూర్తి స్థాయిలో అమలు చేసి



ప్రతి గ్రామంలో కనీసం 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటా యించి తాటి, ఈత, గిరక తాటి, ఖర్జూర వనాలను అ భివృద్ధి చేయాలని కోరారు. గీత కార్పొరేషన్ అభివృద్ధికి రూ.5,000 కోట్లు కేటాయిం చాలని, తాటి చెట్లు ఎక్కడానికి ఆధునిక భద్రతా పరికరాలు, పనిముట్లు, మొపైడ్‌లు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. కల్లు సహజ ఆహార పానీయం కాబట్టి, దానిని ఎక్సైజ్ శాఖ పరిధి నుంచి తొలగించిన హకార సంఘాలకు అప్ప గించాలని అన్నారు. గీత కార్మికులపై పోలీసు, ఎక్సైజ్ శాఖల వేధింపులను పూర్తి గా నిలిపివేయాలని ప్రభు త్వాన్ని కోరారు. గీత కార్మి కులకు రూ.10 లక్షల ప్రమాద ఎక్స్‌గ్రేషియా బీమా అమలు చేయాలని, అన్ని సంక్షే మ పథకాలను అమలు చేయాలని, నీరా పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించి గౌడ యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వ యం ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశా రు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను పాఠ్యపుస్తకా లలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంత గౌడ్ లకు ఎస్టీ సర్టిఫికెట్లు మం జూరు చేయాలని, వారి రాజ్యాంగ హక్కులను ప్రభు త్వం పరిరక్షించాలని కోరారు.తమ జనాభా ఎంతైతే తమవాటా అంతే" అనే సూత్రం ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు గౌడ సమాజానికి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తో పాటు ఇతర ప్రజా ప్రతి నిధి స్థానాల్లో కుల జనాభా ధమాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 18 లోపు ప్రభుత్వ హామీలు అమలు చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరించారు.

# జోగు ఫౌండేషన్ అంబు లెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ ప్రజలకు అత్య వసర సమయాల్లో వేగవం తమైన వైద్య సేవలు అందిం చాలనే లక్ష్యంతో జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న కోరా రు. ఆదివారం ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో మాజీ మంత్రి జోగురామన్న జోగు ఫౌండేషన్ అంబు లెన్స్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ జోగు రామ న్న మాట్లాడుతూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సకా లంలో వైద్య సహాయం అందించడం సామాజిక బాధ్యత అని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలు ప్రాణాలను కాపాడ టంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా జోగు ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా



కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, సాజిదు ద్దీన్, దాసరి రమేష్, అశోక్ స్వామి, ఎజాజ్, అడప తిరుపతి, జెమిల్, సురేందర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ మనోరంజన్ కోర్టు తరపున

**ఖానాపూర్ న్యాయవాది లలిత కుమారికి కి సిల్వర్ మెడల్ బహుకరణ**




**ఖానాపూర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ అడ్వకేట్ మ్యూచు వల్లీ ఎడెడ్ కోపరేటివ్ సొసైటీ సిల్వర్ మెడల్ నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న లలిత కుమారికి లభించింది కోర్టుకు సంబంధించిన కేసులలో మధ్యవర్తిత్త జమా నత్ కింద ఎక్కువ మొత్తంలో డబ్బుడిపాజిట్ సేకరించడం పట్ల ప్రశంస తోపాటు మనోరంజన్ కోర్టు ఆధ్వర్యంలో హైదరాబాదు లో మెడల్ ఇవ్వడం హర్షనీయమని ఖానాపూర్ బార్ అసోసియే షన్ అధ్యక్షులు మట్టెరి రాజశేఖర్ కార్యదర్శి పసుపుల రాజలింగం న్యాయవాది శివతోపాటు పలువురు లలితకు కుమారిని అభినందించారు

## 9 న ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### ప్రతీ ఒక్కరూ పాల్గొని విజ యవంతం చేయండి

### ప్రముఖ న్యాయవాది పంద్రం శంకర్



**బోథ్, ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)**ఆగస్టు 9 వ తేదీన నిర్వ హించను న్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదిలా బాద్ జిల్లా బోథ్ మండలంలోని పట్నాపూర్ రాయి సెంటర్ లో సార్ మేడి ఆడే భీంరావ్ అధ్యక్షతన ఆదివాసీ గ్రామాల పటేల్‌లు, ఉద్యోగు లు,ఉద్యోగా సంఘాల నాయకులు సర్పంచ్‌లు వివిధ గ్రామాల ప్రజలతో సన్నాహ క సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ వాది పంద్రం శంకర్ మాట్లా డుతూ బోథ్ మండల కేంద్రంలోని కొమురం భీమ్ విగ్రహం వద్ద జరుపుకునే ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఆదివాసులందరు ఒక పండుగలాగా జరుపుకోవాలని ఆదివాసుల సాంస్కృతిక సాంప్రదాయాలను ప్రతి బింబించేలా నిర్వహించాలని పిలుపుని చ్చారు. మండలంలోని ఆదివాసీ గ్రామాల పటేల్‌లు అధిక సంఖ్యలో ప్రజలను తీసుకుని వచ్చే బాధ్యత తీసుకొని అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సం ఘాల బాధ్యులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, యువజన సంఘాల నాయ కులు, యువకులు,మహిళా సంఘ నాయకులు, మహి ళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆగస్టు 9 వ తేదీన జ రుపుకొనే ప్రపంచ ఆదివా సీ దినోత్సవంను విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో లింగాపూర్ సర్మేడి నైతం కృష్ణ, కనక అమృత్ రావు, కర త్వాడ సర్పంచ్ దుర్వవిశ్వే శ్వర్ రావు, నాగపూర్ స ర్పంచ్ మడావి దేవ రావు, పిప్పల్ ధరి సర్పంచ్ కృష్ణ, పట్నాపూర్ మాజీ సర్పంచ్ తొడసం గోపాల్, మంగారావు మహేష్ పటేల్, ఆడేం పొల్లన్న, అందుర్ పటేల్, వివిధ గ్రామాల పటేల్లు, ప్ర జలు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీ డీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ సమగ్ర గిరిజ నాభి వృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి మంద మకరంద్, ఆదివారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాం తాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై మంత్రికి ప్రాజెక్ట్ అధికారి వివరాలను వెల్లడించారు. గిరిజన ఏజెన్సీ పరిధిలోని మారు మూల గ్రామాలు, తండాలు, గూడేలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గిరిజనుల సామాజిక, ఆర్థికపు రోగతికి చేపడుతున్న చర్యలను వివరించారు.

**మౌలిక వసతులు సంక్షేమం**

ఏజెన్సీ ప్రాంతాల్లో రహదా రులు, విద్యుత్, సురక్షిత తాగునీటి సదుపాయం మెరుగుపరచడం. విద్య వైద్యం, గిరిజన సంక్షేమ ఆశ్ర మ పాఠశాలలు, గురుకు లాల్లో విద్యా ప్రమాణాలు పెంచడం, ఏజెన్సీ వైద్యశాలల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం.

**ఉపాధి నైపుణ్యాభివృద్ధి:**

గిరిజన యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించ డం స్కిల్ డెవ లప్మెంట్ శిక్షణా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిం చడం.

**సుపరిపాలన :**

ప్రభుత్వ పథకాలు పారద ర్శకంగా, జవాబు దారీ త నంతో అర్హులైన ప్రతి గిరిజ నుడికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం. జరు గుతుందని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లా డుతూ"రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల సంక్షేమానికి, సమగ్రాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాలు మరింత బలోపేతం కావాలని అన్నారు. ప్రభు త్వ ఫలాలు క్షేత్ర స్థాయిలోని చివరి గిరిజనుడికి కూడా స కాలంలో చేరేలా ఐటీడీఏ అధికారులు నిరంతరం శ్రమించి, పారదర్శకమైన పాలన అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజె క్టు అధికారి స్పందిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల కు అనుగుణంగా గిరిజన ప్రాంతాల సర్వాంగీణ వికాసానికి క్షేత్రస్థాయిలో పూర్తి సహకారంతో, వేగవంతంగా పనిచేస్తామని మంత్రికి వివ రించారు.

## పూర్వ ప్రధాని వి.పి సింగ్ ఫోటో పార్లమెంట్ భవనం లో పెట్టాలి

**భారత రత్న ఇవ్వాలి**

**రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నూనెల ఆచార్య**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)** మండల్ కమిషన్ సిఫారు సులను, ఓబిసి రిజర్వేషన్స్ అమలుకు కృషి చేసిన మాజీ ప్రధాని వి.పి సింగ్ చిత్ర పటాన్ని పార్లమెం టు భవనం, సెంట్రల్ హాలులో పెట్టాలని. రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నూనెల ఆచార్య డి మాండ్ చేశారు. విపి సింగ్ ప్రధాన మంత్రిగా బాబా సాహెబ్ అంబేద్కర్‌కి భార తరత్నను ఇవ్వడం జరిగిందని పేర్కొ న్నారు. అందరి ప్రధాన మంత్రుల ఫోటో లను పార్లమెంట్‌లో పెట్టి, ఓబిసి లకు రిజర్వేషన్స్, మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి పూనుకున్న ప్రధాని విపి సిం గ్ ఫోటో పెట్టక పోవడం దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబిసి వారు పార్ల మెంట్ లో సభ్యులుగా ఉన్న వారి పార్టీలు ఉన్న డిమాండ్ చేసి పెట్టించడానికి కృషి చేయక పోవడం విచారకరం అన్నారు. వారి ఫోటోను పార్లమెంట్ భవనంలో, సెంట్రల్ హాల్‌లో పెట్టించా లని కోరారు. పూర్వ ప్రధాని విపి సింగ్ ఫోటోను పార్లమెంట్ భవ నంలో, సెంట్రల్ హాల్‌లో పె పెట్టాలని, విపి సింగ్‌కి భారత రత్నను ఇవ్వాలని, మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాల ని ఆయన కోరారు.

# ఆదిలాబాద్‌లో ఎయిర్పోర్ట్ ఇచ్చింది కాంగ్రెస్





## దానికి బీజం పోసింది నేనే
## మాజీ ఎంపీ సోయం బాపూ రావు

**మావల, ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)** అదిలాబాదులో ఎయిర్ పోర్ట్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది దానికి బీజం పోసింది తానేనని అదిలాబాద్ మాజీ పార్ల మెంట్ సభ్యులు సోయం బాపూరావు స్పష్టం చేశారు. మావల మండల కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవసమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ఈ సమావేశానికి ముఖ్య అతి హాజరయ్యారు. ముందుగా గ్రామానికి చేరుకున్న నాయ కులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలో పేతం కోసం దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగామాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కృషితోనే ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి తోనే ఆదిలాబాద్ జిల్లా కు ఎయిర్ పోర్ట్ మం జూరు అయిందన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే ఆది లాబాద్ జిల్లా కు విమానాశ్రయం కోసం అప్పటి కేంద్ర మంత్రులకు, ప్రధాని కి విన తిపత్రాలు ఇవ్వడం జరిగిందని, తానే బీజం వేశానని గుర్తు చేశారు. దానికి సాక్ష్యం ఇప్పటి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కానీ స్థానిక ఎమ్మెల్యే బీజేపీ నాయకులు తామే ఆదిలాబాద్‌కు వి మానాశ్రయం తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చెటని విమర్శించారు. అభి వృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేస్తే స్థానిక ఎమ్మెల్యే శంకర్ తానే చేస్తున్నానని చెప్పడం విడ్డురంగా ఉంద న్నారు. కాంగ్రెస్ పార్టీ రేషన్ కార్డులు, రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తుందని దీన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్ర జల వద్దకు తీసుకెళ్లి వివ రించాలని కోరారు. వచ్చే ఎ న్నికల్లో స్థానిక ఎమ్మెల్యే ను ఓడగొట్టడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు సైనికు ల్లా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్య క్షులు నరేష్ జాదవ్, ఆదిలా బాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మె న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు శ్రీనివా స్, మాజీ జిల్లా అధ్యక్షులు సాజిద్ ఖాన్, సంజీవ్ రెడ్డి, మాధవ్ పటేల్, గిమ్మ సంతోష్, గోవర్ధన్ రెడ్డి, మల్యాల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాను పునరు ద్ధరించుకున్న ఆదివాసి గిరిజనులు



**సిరికొండ, ఆగష్టు 2, (ప్రజా జ్యోతి)**సిరికొండ మండలం నేరడి గొండ (జి), నేరడిగొండ (కే). గ్రామాలకు చెందిన ఆదివాసి గిరిజన గిరిజనులు తమ గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించుకున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షా ల వల్ల విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు తెగి, విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిర్మించి పోయింది. దీంతో ఆయా గిరిజన గ్రామాలకు గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. దీంతో ఆయా గ్రా మస్తులు అధికారులకు వి న్నవించి గ్రామస్తులు అంత ఏకమై విద్యుత్ సరఫరాను పునరుద్ధరించుకున్నారు. పడిపోయిన విద్యుత్ స్తం భాలను,తీగలను తిరిగి సరి చేసుకున్నారు. గ్రామస్తులకు రెండు రోజు లుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏ ర్పడింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కిందికి పడడంతో గ్రామస్తులు సంబంధిత అధికారుల కు సమస్యను విన్న వించగా గ్రామస్తుల సమస్యలకు స్పందించి మండల ఏఈ ఆ దేశాల మేరకు లైన్మెన్ పేం దూర్ రాజేష్ నూతన స్తం భాలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ సరఫరాను పునరు ద్ధరించారు.

# కొట్టాల పోచమ్మ మహా జాతర

-పోతరాజులవిన్యాసాలు
-శివాలెత్తిన శివశక్తుల పూనకాలు
-అలరించిన భక్తి భజన కీర్తనలు
-భక్తి సంద్రంగా మారిన బోథ్ వీధులు



**బోథ్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** బోథ్ పట్టణంలోని శ్రీ కొట్టాల పోచమ్మ మహాజాతరాకు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహాజాతరా కార్యక్రమం అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఆడపడుచుల బోనాలు, శివశక్తుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు, యువతి యువకుల డీజే డ్యాన్సులు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఊరేగింపు ఘనంగా నిర్వహించబడింది. భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం ప్రజల భాగస్వామ్యంతో జాతర విజయవంతమైందని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మహాజాతరా విజయవంతానికి సహకరించిన బోథ్ గ్రామ సర్పంచ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం , పోలీసు సిబ్బంది, మీడియా మిత్రులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, బోథ్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరికీ ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సహకారం అందించి అమ్మవారి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రజల సహకారం కోరుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్‌ని ఘనంగా సత్కరించిన గర్కంపేట్ గ్రామనా యకులు



**గుడి హత్నూర్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**గుడిహత్నూర్ మండలం గర్కంపేట్ గ్రామానికి చెంది న సర్పంచ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ (డీసీసీ) అధ్యక్షులు డా. నరేష్ జాదవ్‌ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవీంద్ర నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గర్కంపేట్ గ్రామ అభివృద్ధి కోసం సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించినందుకు డా. నరేష్ జాదవ్ కి వారు ప్రత్యేకంగా కృత జ్ఞతలు తెలిపారు. అలాగే, త్వరలో ప్రారంభం కానున్న అభివృద్ధి పనుల భూమిపూ జ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆహ్వా నించారు. ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిహ త్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, గర్కంపేట్ గ్రామ సర్పంచ్ మడావి కేశవ్, పటేల్ మడావి ఆనందరావు, గ్రామ పటేల్ అత్రం లక్ష్మణ్, పర్చకి పునాజీ, టేకం బాపూరావు, మడావి లక్ష్మణ్, మడావి గంగారం, అత్రంలక్ష్మణ్, కుమ్రా శ్యాంరావు, సీహెచ్. జగన్, సీడం రాజు తదితర గ్రామ పెద్ద లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



**నేరడిగొండ, ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):**మండలంలోని లింగట్ల గ్రామపంచాయతీ పరిధిలోని గోండుగూడ, నందన్ తండా, చింతగూడ గ్రామాలకు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతింది. రోడ్డు గుంతలమయమై, బురదగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రజల కష్టాలను గుర్తించిన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ పవర్ విజయ్ కుమార్, వార్డు సభ్యుడు సంతోష్ వెంటనే స్పందించారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకుని, సొంత చొరవతో ట్రాక్టర్ల ద్వారా రోడ్డుపై మొరం (మట్టి) వేయించి తాత్కాలికంగా రాకపోకలకు అనుకూలంగా మార్చారు. పంచాయతీ పాలకవర్గం తక్షణ చర్యలు చేపట్టి తమ ఇబ్బందులను తొలగించడం తో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామపంచా యతీ సిబ్బందికి ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి:**

వర్షాకాలంలో ఈ రహదారి పదే పదే దెబ్బతినకుండా ఉండేందుకు, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఆమార్గంలో ఉన్న బ్రిడ్జిని ఎత్తుగా నిర్మిస్తేనే వరద నీటి ముంపు నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ విషయమై సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి, ఎత్తైన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలని గ్రామస్థులు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుని నియామకంపై అసంతృప్తి

పునర్విచారణ చేయాలని నాయకుల డిమాండ్




**ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా దేర దేవన్న నియామకాన్ని పున:విచారించాలని కోరుతూ పలువురు ఎస్సీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా గ్రామ గ్రామాన తిరుగుతూ దళిత వర్గాల్లో పా ర్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు ప్రాధాన్యం ఇ వ్వకుండా, పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా కనిపించని వ్యక్తి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం బాధాకరమని విమర్శించారు. ఎమ్మెల్యేలు, ఎంపీల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను విస్మరించడం సరైన నిర్ణయం కాదన్నారు. పార్టీ కో సం నిబద్ధతతో పనిచేసిన దళిత నాయకులు, కార్యక ర్తలకు గుర్తింపు ఇచ్చి పద వులు కేటాయించాలని బీజే పీ జిల్లా, రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. ఈ నియామ కంపై పునర్విచారణ చేసి, పార్టీ కోసం కష్టపడ్డ కార్యక ర్తలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర నాయకత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో అస్తక్ సుభాష్, కాదరవు ప్ర వీణ్, భంగరి అశోక్, గోవర్ధ న్, ధర్మపాల్, మహేందర్, కోరట్ల స్వామి, సుద్దాల శివ కుమార్, బట్టు ఉషన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ సిసిఐ నీ పునరుద్ధరించాలి

ఎంపీ జీ నగేష్ ని కోరిన సా ధన సమితి



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)**గత కొన్ని సంవత్సరాలుగా మూత పడిన ఆదిలాబాద్ లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) ఫ్యా క్టరీనీ పునరుద్ధరించాలని సిసిఐ సాధన సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్యాక్టరీ కోసం గత కొన్నేళ్లుగా పోరాటం చేస్తున్నాకేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంటు సభ్యుడు గోడం నగేష్ ని సి సిఐ సాధన సమితి నాయ కులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది లాబాద్ కు ఎయిర్ పోర్ట్ తీసుకు వచ్చిన విధంగానే సిసిఐ ఫ్యాక్టరీ ని కూడా తీ సుకు రావాలని కోరారు. ఈ సిసిఐ ఫ్యాక్టరీ వల్ల వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీనికి ఎంపీ గోడం నగేష్ స్పందిస్తూ ఆదిలాబాద్ లో మూత పడిన సిసిఐ ఫ్యాక్టరీని తెరిచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇటీవల తాను కూడా కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా కలిసి విన్నవించడం జరిగిందని అన్నారు. మరోసారి మంత్రితో పాటు ప్రదాన మంత్రిని కూడా క లుస్తానని అన్నారు. ఎంపీని కలిసిన వారిలో సిసిఐ ఫ్యా క్టరీ సాదన సమితి కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో కన్వీ నర్ ఇజ్జగిరి నారాయణ, కో కన్వీనర్ కొండ రమేష్, సంతోష్, జగన్ సింగ్, లోకారి పోషట్టి, సి.దేవీదాస్, ప్రశాంత్ వాగ్మేరే, రమేష్, విఠల్, దత్తాత్రి తదితరులు ఉన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్‌గా మే కల జితేందర్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టి పిసిసి) మీడియా కమ్యూనికేషన్స్ డిపార్ట్ మెంట్ చైర్మన్ సామ రామ్ మోహన్ రెడ్డి విడుదల చేసిన నియామక ఉత్తర్వుల ప్రకారం, ఆదిలాబాద్ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా మేకల జితేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేకల జితేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి, టి పిపిసిసి మీడియా కమ్యూనికేషన్స్ చైర్మన్ సామ రామ్ మోహన్ రెడ్డి కి,పార్టీ సీనియర్ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతలను నిబద్ధత తో నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

## కరెంట్ షాక్‌తో హత్యకు కుట్ర

**ముగ్గురు నిందితులపై కేసు, ఇద్దరు నిందితులు అరెస్ట్**

**ప్రధాన నిందితుడి పథకాన్ని అమలు చేయడానికి సహక రించిన ఇద్దరి అరెస్ట్**

**హత్యకు వినియోగించేందుకు తెచ్చిన కరెంట్ వైర్, నగ దు, సెల్‌ఫోన్ స్వాధీనం**

**రూరల్ సీఐ రహీం పాషా**




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** కరెంటు షాక్‌తో హత్యకు కుట్ర చేసిన ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లురూరల్ సీఐ రహీం పాషా తెలిపారు. బడే రమే ష్ (40) బుచ్చయ్య, కో లాం గూడ, అంకొలి గ్రామం, ఆదిలాబాద్ రూరల్ మండలం, పుల్లేడు గంగన్న (35) నారాయణ, అంకొలి గ్రామం, ఆదిలాబాద్ రూరల్ మండలం లను అరెస్ట్ చేయగా ప్రధాన నిందితుడుఎ1) మడిగం స్వామి (పరారీలో/దర్యాప్తులో) ఉన్నాడని పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంకొలి గ్రా మానికి చెందిన సుడగొణి సుధాకర్ గౌడ్‌ను కరెంట్ షాక్ ద్వారా హత్య చేయాలనే కుట్రకు పాల్పడిన కేసును ఆదిలాబాద్ రూరల్ పోలీసు లు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ రూరల్ సీఐరహీం పాషా తెలిపారు.వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ప్రధాన నిందితుడు మడిగం స్వామి హత్యకు కుట్ర పన్ని, బడే రమేష్, పుల్లేడు గంగన్నలను డబ్బు ఆశచూపించి తన పథకంలో భాగస్వాములను చేశాడు. అర్ధరాత్రి సమయంలో బాధితుడి ఇంటి పైకప్పు ద్వారా కరెంట్ వైర్‌ను బెడ్ వరకు ఏర్పాటు చే సి ప్లగ్‌కు కనెక్షన్ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే బాధితుడు బయటకు రావ డంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. పోలీ సులు సాంకేతిక ఆధారాలు, విచారణ ద్వారా బడే రమే ష్, పుల్లేడు గంగన్నలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి కరెంట్ వైర్, నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసు కున్నారు. కేసుకు సంబంధించిన మిగిలిన అంశాలపై దర్యాప్తు కొనసాగు తోందని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్ఐ వి.వి. విష్ణువర్ధన్ తో పాటు రూరల్ పోలీస్ స్టే షన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

**డిసిసి అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్**

**సామాజిక న్యాయం, మహిళా ప్రాధాన్యతతో**

**మండల కమిటీల ఏర్పాటు**

**పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు**

**ఆగస్టు 15 లోగా కమిటీల ప్రక్రియ పూర్తి కావాలి**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బోరాజ్ మండలంలో 'సంఘటన్ శ్రీ జన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో భాగంగా మండల కమిటీ నియమకాల కోసం ఆదివారం జిల్లాలోని జైనథ్, బోరజ్, బేలా, సాత్నాల మండలంలో డీసీసీ అధ్యక్షుడు డా నరేష్ జాదవ్ నాయకులతో కలిసి పర్య టించారు. కాంగ్రెస్ పార్టీ సం స్థాగత బలోపేతం లో భాగంగా చేపట్టిన 'సంఘటన్ శ్రీజన్ అభియాన్ ' కార్యక్ర మంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ ఆదిలాబాద్ జి ల్లాలో విస్తృత పర్యటన చే పట్టారు. మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన బోరాజ్ మండలంలో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మండల కమిటీల ఏర్పాటు, పార్టీ బలోపేతంపై స్థానిక నాయ కులకు డాక్టర్ నరేష్ జా దవ్ దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకంలో ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకొనిపోవాలని, సామాజిక న్యాయం పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 22 మంది సభ్యులు ఉండాలి. ఇందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు (జనరల్ సెక్రటరీలు) మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీలలో మహిళా నాయకులకు కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల అనుభవాన్ని ఉపయోగించుకునేలా ప్రతి మండలంలో 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే ప్రతి నాయకుడిని, కార్యకర్తను పార్టీ అధిష్టానం ఖచ్చితంగా గుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు మాజీ డిసిసి అధ్యక్షుడు సాజీద్ ఖాన్ గారు మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి గారు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి గారు,ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ గారు జిల్లా ఉపాధ్యక్షులు మాధవ్ పటేల్ గారు గిమ్మ దీపక్ గారు,జిల్లా ప్రధాన కార్యదర్శులు మల్యాల కరుణాకర్ గారు అక్తర్ అలీ గారు మాజీ టీటీడీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ గార్లు పాల్గొన్నారు.అలాగే బోరాజ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు / రాంపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గారు తర్ణం సర్పంచ్ అరవింద్ భోయర్ గారు బాలాపూర్ సర్పంచ్ అచ్యుత్ గారు,బోరాజ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్టా అశోక్ గారు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

**జిల్లాలో 141 మంది బాల బాలికల సంరక్షణ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిడబ్ల్యూసి ముందు హాజరు పర్చి బాలబాలికల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగింత**

**18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 53 కేసులు నమోదు**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** నెలరోజులుగా ఆదిలాబాద్ జిల్లాలో అన్ని శాఖల సమా వేశం తో జరిగిన ఆపరేషన్ ముస్కాన్ విజయవంత మైందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో 141 పిల్లలను రక్షించి, నింది తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీమా ట్లాడుతూ బాలకార్మిక వ్యవ స్థను నిర్మూలించ డానికికేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహిం చి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమా లు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపా ర్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపా ర్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ , వివిధ శాఖల అధికారులతో జిల్లాలో బృందాలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ లను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 141 మంది బాల బాలికలను గుర్తించి వారి యొక్క తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందని, 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 53 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతా యుతంగా కృషి చేయాలని కోరారు. తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగు తుందన్నారు. వీధి బాలల ను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి స హకరించిన అన్ని శాఖల అధికారులను జిల్లా ఎస్పీ ప్ర త్యేకంగా అభినందించారు.

## పాఠశాలకు వెళ్లక ముందే స్నేహితులైన చిన్నారులు



**దిలావర్ పూర్ , ఆగష్టు 2, (ప్రజాజ్యోతి).** దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారులు ఆద్రిక మరియు మహాన్విక పాఠశాలలో అడుగుపెట్టక ముందే మంచి స్నేహితులుగా మారారు. చిన్నప్పటి నుంచే ఒకే వీధిలో కలిసి ఆడుకుంటూ, ఒకరితో ఒకరు ఎంతో అనుబంధాన్ని పెంచుకున్నారు. ఇద్దరి కుటుంబాలు కూడా సన్నిహితంగా ఉండటంతో ఆద్రిక, మహాన్వికల స్నేహం మరింత బలపడింది. ఇప్పుడు ఒకే పాఠశాలలో చేరేందుకు సిద్ధమవుతున్న ఈ చిన్నారులు, కలిసి చదువుకుంటూ తమ స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఉత్సాహంగా ఉన్నారు. చిన్న వయసులోనే ఏర్పడిన వీరి ఆప్యాయమైన స్నేహం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంటోంది. చిన్నారుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర సహకారం ఎంత గొప్పదో ఆద్రిక, మహాన్వికల స్నేహం మరోసారి చాటిచెబుతోంది.

## అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలి

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజాజ్యోతి):** అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కోరుకున్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని గడపూర్ శివారులోని ఎంసీసీ క్వారీలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి జాతరలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సతీమణి, జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రార్థించారు. అనంతరం జాతరకు విచ్చేసిన భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జాతర ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలే రాయలింగు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, వొడ్డె రాజమౌళి, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రమాదాల నివారణకు చర్యలు



**బోథ్, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** మండలంలోని దన్నూరు బి గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురైంది. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ ఎల్మా రోహిణి వినయ్ రెడ్డి గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కోతకు గురైన ప్రాంతం కనిపించేలా ముండ్ల పొదలను తొలగింపజేశారు. అనంతరం ఎటువంటి ప్రమాదాలు ముందస్తుగా జరగకుండా ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు ముందు జాగ్రత్త చర్యగా రోడ్డుకు ఇరువైపులా భారీ కేడ్లను ఏర్పాటు చేయించారు. అలాగే రోడ్డు ప్రక్కనదట్టంగా పెరిగిన ముళ్ళ పొదలను తొలగింపజేశారు. ముఖ్యంగా ఆ గ్రామం మీదుగాని రాష్ట్రంలోనే ప్రసిద్ధ దేవాలయమైన అడెల్లి పోచమ్మను దర్శించుకో వడానికి ఇతర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు ప్రయాణిస్తుంటారు. ప్రయాణికుల ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎటువంటి ప్రమాదాలు సంభవించకూడదనే సదుద్దేశంతో ప్రమాద హెచ్చరికలను సూచించేలా సూచికలను ఏర్పా టు చేయించారు. ఆ ప్రయాణంలో ప్రయాణించే ప్రయాణికులు ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ఎస్సీ స్మశాన వాటికకు హ్యాండ్ బోర్, మరియు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన గ్రామ సర్పంచ్



**సోనాల, ఆగస్టు 02( ప్రజాజ్యోతి )** గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా హ్యాండ్ బోర్, బోరు మోటర్ హౌస్ మరియు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం పనులను మంజూరు చేసిన గ్రామ సర్పంచ్ శ్రీమతి యల్ల బిందుజ సుధీర్ రెడ్డికి ఎస్సీ కాలనీ ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఎన్నో రోజులుగా ఉన్న ఈ అవసరాన్ని గుర్తించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడం అభినందనీయమైన విషయం. ఈ పనులు పూర్తయితే స్మశాన వాటికలో నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

## బాల్య మిత్రుడు శ్యామ్ సుందర్ సింధే మృతి తీరని లోటు

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆశోక్ ముస్తాపూరే**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 2 (ప్రజా జ్యోతి)**తమ బాల్య మిత్రుడు శ్యా మ్ సుందర్ సింధే మృతి తీరని లోటని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అశోక్ ముస్తాపురే అన్నారు. తీర్థ యాత్ర నిమిత్తం పండరిపురం వెళ్లి, అక్కడ దైవాజ్ఞ పొందడం అత్యంత తీవ్ర బాధాకరం, దిగ్భ్రాంతికరం అన్నారు. ఆధ్యాత్మిక చింత నతో కూడిన వారి జీవితం ఇలా పవిత్ర పుణ్యక్షేత్రంలో ముగియడం వారి దైవభక్తికి నిదర్శనం అని, అయినప్ప టికీ, మిత్రుడిగా వారిని కో ల్పోవడం మాకందరికీ తీరని లోటు అని పేర్కొన్నారు. ఆదివారం మిత్రులమంతా కలిసి వారి స్వగృహం పొన్ననికి వెళ్లడం జరిగిందని, శ్యామసుందర్ చిత్రపటానికిపూ లమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థించారు.ఈ కష్ట సమయంలో వారి కుటుం బ సభ్యులకు తనలోతైన సానుభూతిని తెలి య జేశారు. ఆ భగవంతు డు వారి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యా న్ని,మనోనిబ్బరాన్ని ప్రసా దించాలని కోరారు.

## ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహిళల గోరింటాకు పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక



**ఖానాపూర్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి )** ఆషాడ మాసం సందర్భంగా ఆడపడుచుల గోరింటాకు ఉత్సవం ఖానాపూర్ పట్టణ శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ ఆలయం లో ఆదివారం జరిగింది కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మాజీ ఏపీపీఎస్ సభ్యులు పైడిపల్లి రవీందర్ రావు సతీమణిలు పాల్గొని సాటి మహిళలతో గోరింటాకు అమ్మవారికి సమర్పించి ఒకరికొకరు పెట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ప్రతి యేట జరిగే గోరింటాకు కార్యక్రమాన్ని సంప్రదాయ సిద్దంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ మహిళలకు వసతులు సమకూర్చారు


## అన్నదానం ఏ279 వారాలు




**సోనాల ఆగస్టు 03 ప్రజాజ్యోతి** సోనాల పూర్వ విద్యార్థి సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానానికి ఈ ఆదివారం తో 279 వారాలకు చేరుకుంది నిరంతరం కొనసాగుతున్న ఈ బృహత్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గిమ్మ ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీ కాటిపెల్లి రాంరెడ్డి గారు మరియు సామాజిక కార్యకర్తలు శ్రీ కొండ భూమన్న గారు పాల్గొన్నారు ట్రస్ట్ సేవల్ని కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు న్యాయవాది డాక్టర్ సుధీర్ కుమార్ సంగెం, మహేందర్ రెడ్డి, సలీమ్, అంబయ్య, ౧=జ ఉద్యోగి శ్రీ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావుకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

**30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ నేతకు సముచిత గుర్తింపు కల్పించాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్**




**ఆసిఫాబాద్, ఆగస్టు 2 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ బలోపేతం కోసం సుదీర్ఘకా లంగా పనిచేస్తున్న మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావుకు నామినేటెడ్ పదవి కేటా యించాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కొనసాగిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ఆయన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించాలని కోరారు.

**కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నేత**

కాంగ్రెస్ పార్టీకి ప్రతికూల పరిస్థితులు ఎదురైన సమయంలో సైతం విశ్వప్రసాద్‌రావు పార్టీని వీడకుండా కార్యకర్తలకు అండగా నిలిచారని నాయకులు తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, కార్యకర్తల సమస్యల పరిష్కారంలో ఆయన ఎప్పటికప్పుడు ముందుండేవారని అన్నారు.

**సీనియర్ నాయకుడి అనుభవం పార్టీకి ఉపయోగపడాలి**

దాదాపు 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న విశ్వప్రసాద్‌రావు సేవలను పార్టీ మరింతగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన సీనియర్ నాయకులకు పదవులు కేటాయించడం ద్వారా కష్టపడి పనిచేసే కార్యకర్తల్లో మరింత ఉత్సాహం కలుగుతుందని తెలిపారు. విశ్వప్రసాద్‌రావుకు నామినేటెడ్ పదవి దక్కితే ఆయన అనుభవంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**అధిష్టానం సానుకూలంగా స్పందించాలి**

పార్టీ కోసం సంవత్సరాల తరబడి పనిచేసిన సీనియర్ నేతలకు తగిన గుర్తింపు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ సంప్రదాయమని నాయకులు అన్నారు. ఈ నేపథ్యంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావుకు నామినేటెడ్ పదవి కేటాయించి సముచిత గౌరవం కల్పించాలని పార్టీ అధిష్టానాన్ని కోరారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన నాయకులను గుర్తిస్తేనే క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్‌లో యువత, కార్యకర్తలు కూడా పార్టీ కోసం మరింత ఉత్సాహంగా పనిచేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. విశ్వప్రసాద్‌రావు సేవలు, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని నామినేటెడ్ పదవి విషయంలో అధిష్టానం త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు విజ్ఞప్తి చేశారు.

# శ్రీరాంపూర్ కాలనీ పోచమ్మ గుడి అభివృద్ధికి కృషి చేస్తా



29వ డివి కార్పొరేటర్ బండారి సుధాకర్

**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ కాలనీ వాటర్ ట్యాంక్ ఏరియాలోని పోచమ్మ గుడి అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తూ కృషి చేస్తానని 29వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్ హామీ ఇచ్చారు . ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ గుడి అభివృద్ధి కార్యాచరణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి శ్రీరాంపూర్ కాలనీ, వాటర్ ట్యాంక్ ప్రాంతాల ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేల్పుల రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇసంపెల్లి ప్రభాకర్, మాజీ సర్పంచ్ జక్కుల రాజేశం పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయంలో వేద పండితుడు బుడి అరుణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన కమిటీ సభ్యులకు ఆశీర్వచనం అందించారు.

**పోచమ్మ గుడి నూతన అభివృద్ధి కమిటీ ఎన్నిక......**

పోచమ్మ గుడి అభివృద్ధి కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా బండారి



సుధాకర్, ముఖ్య సలహాదారులుగా వేల్పుల రవీందర్, వనపర్తి కేత రాజేష్, మేకల రమేష్ ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా అర్కాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గద్దల మధు, నాగుల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా రాసమల్ల దేవేందర్, కార్యదర్శిగా వేముగంటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మూట లక్ష్మణ్, కోశాధికారిగా లకావత్ రమేష్, సహాయ కోశాధికారిగా లెక్కపురం రవి, ప్రచార కార్యదర్శిగా వడిజ మహేందర్, మీడియా ఇన్‌చార్జిగా భాస్కర్ల రాజేశం, సాంస్కృతిక శాఖ అధ్యక్షుడిగా బోగ మదునయ్య, కార్యదర్శిగా పెద్దపల్లి శంకర్, అధికార ప్రతినిధిగా గుర్రపు సురేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా కోట గణపతి, మండ సురేష్, బేతు రాయమల్లు, నాగార్జున, జవ్వాడి సాంబయ్య, మాలోత్ రామ్, బూరుగు సత్తయ్య, రణదీప్, మూట రాజశేఖర్, ఆకుల రాంబాబు, అక్కెపెల్లి సాయి, గంగాధర్ తిరుపతి, బోడ రాజేష్, పోటు శ్రీనివాస్ రెడ్డి, వేముగంటి మహేందర్, మామిడాల రాజబాబు, బజ్జూరి లక్ష్మణ్, పడాల లింగయ్య, ముద్రకోల సారయ్య, మేకల సతీష్, సంకూరి శ్రీనివాస్, బోగ మనోజ్, మంద భాస్కర్, కవ్వంపెల్లి పోషం ఎన్నికయ్యారు.

## బస్ భవన్ ముట్టడిని విజయవంతం చేయాలి




**జన్నారం,,ఆగస్టు2(ప్రజాజ్యోతి)**ఆర్టీసీ సంస్థలో పనిచేసే పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజయ్య ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించే చలో బస్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధి గోపి సత్యనారాయణ కోరారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన 2017, 2021 సంవత్సరాల ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలపై కాలయాపన చేసిందని, ఈ ప్రభుత్వం ఏర్పాటై రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు విశ్రాంత ఉద్యోగులను పట్టించుకోలేదన్నారు. రిటైర్మెంట్ ఆర్టీసీ ఉద్యోగులకు పిఎఫ్, పెన్షన్లను అందించాలన్నారు. సూపర్ లగ్జరీ బస్సుల్లో కూడా విన యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 4వ తేదీన బస్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని ఆర్టిసి విశ్రాంత ఉద్యోగులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు గండి సత్యనారాయణ చంచులచ్చన్న, కే తిరుపతిరెడ్డి, అన్నాల నరసయ్య ఎన్ రామకృష్ణ, జి ఆర్ కుమార్ని హెచ్ రాజమౌళి, జి శంకరయ్య గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రేస్ పార్టీ కలమడుగు గ్రామ కమిటీ ఎన్నిక



**జన్నారం,ఆగస్టు2(ప్రజాజ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర నందు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కలమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కలమడుగు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా నేరెళ్ల రాజగౌడ్,ఉపాధ్యక్షులుగా పానగంటి నరేష్, తోకల రాజారావు రాయమల్ల పోశం,ప్రధాన కార్యదర్శిగా తోకల తిరుపతి, కోశాధికారిగా అనుమండ్ల శ్రీనివాస్, కార్యదర్శులుగా జక్కుల గంగాధర్,యాకుబ్, అధికార ప్రతినిధిగా జక్కుల గౌరయ్య, కమిటీ సభ్యులుగా నస్పూరి శ్రీనివాస్,కైరం శేఖర్ గౌడ్, బంద రాజారావు,శ్రీ పెల్లి వెంకటేష్, ఏనుకూసి వెంకటేష్ యాదవ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇసాక్, ముజఫర్ అలీఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కలమడుగు గ్రామ సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పసివుల్లా, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, ఎన్. ఎస్.యు.ఐ నాయకులు సోహెల్ షా,యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి గణేష్, కలమడుగు గ్రామ ఉపసర్పంచ్ పాత లింగన్న, కంప సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# కార్మిక చట్టాల సవరణలు కార్మిక వర్గానికి ప్రమాదకరం

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్**

**మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఘనంగా ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలు**

**కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలపై విమర్శలు**

**కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్**

**మంచిర్యాల, 2, ఆగస్టు (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లు దేశంలోని కార్మిక వర్గ హక్కులకు తీవ్ర ప్రమాదమని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. విలాస్ అన్నారు. మంచిర్యాలలో నిర్వహించిన ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు . మహాసభను విజయవంతం చేసిన సింగరేణి, అంగన్‌వాడీ, సివిల్ సప్లై, ఇతర రంగాల కార్మికులకు, ప్రతినిధులకు ఆయన విప్లవ అభినందనలు తెలిపారు. దేశంలో సుమారు 54 కోట్ల మంది కార్మికులు ఉన్నప్పటికీ వారి హక్కులను, సంక్షేమాన్ని కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వందేళ్లకు పైగా కార్మికుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ కోడ్‌లను అమలు చేస్తున్నారని, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే ఈ కోడ్‌లను తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా అసెంబ్లీలో స్పష్టమైన తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో 750 మంది రైతులు ప్రాణత్యాగాలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. అలాగే నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై విద్యార్థుల ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో కార్మిక వర్గం కూడా నాలుగు కార్మిక కోడ్‌ల రద్దు కోసం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.18 వేల వేతనం, మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని, ఆ హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే అన్ని రంగాల కార్మికులకు నెలకు కనీస వేతనం




రూ.26 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటిపై ఏఐటీయూసీ జిల్లా మహాసభలో తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు. ఆగస్టు 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రవ్యాప్త కార్మిక పోరాట కార్యాచరణ రూపొందిస్తామని, డిసెంబర్‌లో బెంగళూరులో జరిగే జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలను ఐక్యం చేసి నాలుగు కార్మిక కోడ్‌ల రద్దు, కనీస వేతనం రూ.26 వేలు అమలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేత, బ్యాంకింగ్ రంగంలో ప్రైవేటీకరణను అడ్డుకోవడం వంటి డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మెకు సన్నద్ధం అవుతామని ఎస్. విలాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, కలవేన శంకర్, రామడుగు లక్ష్మణ్, ఎం. వెంకటస్వామి, మేకల దాసు, అక్బర్ అలీ, కలిందర్ అలీ ఖాన్, ఎం. పౌలు, ఎం. సమ్మయ్య, సరస్వతి, దాగం మల్లేష్, ఎస్.కే. బాజీ సైదా, సలేంద్ర సత్యనారాయణ, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు ఏఐటీయూసీ సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, సంఘాల ప్రతినిధులు పాల్గొని మహాసభను విజయవంతం చేశారు.

# నేరాలను అరికట్టడానికే కార్డాన్ సెర్చ్.ఎస్.ఐ ఉదయ్ కిరణ్



నేరాల నియంత్రణకే కార్డాన్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. రామగుండం కమిషనరేట్ ఆదేశాల మేరకు జన్నారం మండల కేంద్రంలోని సుందరయ్య నగర్,జువ్విగూడ కాలనీ లో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు.ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ కొత్తవారు ఎవరైనా అనుమానాస్పదంగా కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని,అక్రమ వ్యవహారాలకు పాల్పడవద్దని, తెలిపారు. యువత గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాహనదారులు సరైన ధ్రువపత్రాలు ఉంచుకోవాలని,తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అరికట్టవచ్చని కావున సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**



**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో, పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కేంద్రీకృత వంటశాల (సెంట్రలైజ్డ్ కిచెన్) నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వంటశాల నిర్మాణ పురోగతి, ఆహార తయారీ విధానం, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార నిల్వ, ప్యాకింగ్, పంపిణీ వ్యవస్థలపై అధికారులతో పాటు సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులు, వంతెనలను అత్యవసర ప్రాతిపదికన పునరుద్ధరిస్తాము

**ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేసి పనులు చేపడుతుంది**

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**భారీ వర్షాలతో దెబ్బతిన్న బ్రిడ్జిలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**మంచిర్యాల, 2, ఆగస్టు (ప్రజా జ్యోతి):** భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులు, వంతెనలను అత్యవసర ప్రాతిపదికన పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేసి పనులు చేపడుతుందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రకటించారు . ఇటీవల కురిసిన ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న మంచిర్యాల పట్టణ పరిసర ప్రాంతంలోని ఏసీసీ క్వారీ బ్రిడ్జి, రాళ్లవాగు బ్రిడ్జిలను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంతెనల పరిస్థితిని సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులో ఉంచడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులకు



సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలన్నింటినీ దశలవారీగా పునరుద్ధరిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. అవసరమైతే మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి, శాశ్వత పరిష్కారం కోసం బలమైన వంతెనల నిర్మాణంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు, దెబ్బతిన్న వంతెనలపై ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్గికి వంతెన ఎప్పుడొస్తుందో..?

**వర్షాకాలంలో ఒర్రెవాగు దాటాలంటే భయం.. భయం**
**నిధులు మంజూరైనా కదలని పనులు.. ఏటా అవస్థలు**
**వంతెన నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్**

**ఆసిఫాబాద్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని వెల్గి గ్రామపంచాయతీ పరిధిలోని ఒర్రెవాగుపై శాశ్వత వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో వాగు దాటడం ప్రాణాలతో చెలగాటంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెల్గితోపాటు పరిసర గ్రామాలకు ఈ మార్గం ప్రధాన రహదారిగా ఉండటంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలు ఈ మార్గంపైనే ఆధారపడుతున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గంటల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి. నీటి ప్రవాహం తగ్గే వరకు ప్రజలు వాగు ఒడ్డునే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**రైతులకు తప్పని తిప్పలు**

వాగు ఉప్పొంగడంతో రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు తీసుకురావడంతో పాటు పంటలను మార్కెట్లకు తరలించడంలో అవస్థలు పడుతున్నారు. పంట చేతికి వచ్చిన సమయంలో వాగు పొంగితే రవాణా నిలిచిపోయి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

**విద్యార్థుల చదువుపైనా ప్రభావం**

వెల్గి నుంచి సమీప గ్రామాలు, పట్టణాలకు వెళ్లే విద్యార్థులు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాగు పొంగిన రోజుల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేకపోతున్నామని విద్యార్థులు చెబుతున్నారు. పరీక్షల సమయంలో ఇదే పరిస్థితి ఏర్పడితే తమ చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అత్యవసర వేళల్లో ఇబ్బందులు**



అనారోగ్యంతో ఉన్నవారిని ఆస్పత్రులకు తరలించే సమయంలో సమస్య మరింత తీవ్రంగా ఉంటోంది. గర్భిణీలు, వృద్ధులు, రోగులను తీసుకెళ్లే వాహనాలు వాగు వద్ద చిక్కుకుపోతున్న సందర్భాలు ఉంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. వాగు ఉధృతంగా ఉన్న సమయంలో అంబులెన్స్‌లు సైతం గ్రామానికి చేరుకోవడం కష్టంగా మారుతోందని పేర్కొంటున్నారు.

**నిధులు మంజూరైనా.. పనులు ఎక్కడ?**

ఒర్రెవాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు మాత్రం ప్రారంభం కాలేదని గ్రామస్తులు చెబుతున్నారు. నిధులు మంజూరై చాలాకాలం గడుస్తున్నా క్షేత్రస్థాయిలో పనులు మొదలు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణంపై హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు ఆ హామీలను నెరవేర్చాలని కోరుతున్నారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి**

ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే సమస్య ఎదురవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు మరింత పెరిగితే వెల్గి గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు స్పందించి ఒర్రెవాగు వద్ద పరిస్థితిని పరిశీలించాలని, మంజూరైన నిధులతో వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు, రైతులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించకుండా ముందుగానే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10 జైల్ భరో విజయవంతం చేయాలి

**ప్రజా సంఘాల పిలుపు, కరపత్రం ఆవిష్కరణ**



**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజా జ్యోతి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈ నెల 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆది వారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఈ మేరకు నిర్ణయం తీసుకుని జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల ద్వారా జీరో సుంకాలతో వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను ప్రోత్సహించడం వల్ల దేశీయ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. కార్మికులు స్వాతంత్ర్యానికి ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని విమర్శించారు. 2005లో యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల పోరాట ఫలితంగా అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చడమే కాకుండా, రాష్ట్రాలపై అధిక ఆర్థిక భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర విధానా లకు అనుకూలంగా 10 గంటల పని దినానికి సంబంధించిన జీవోను తీసుకువచ్చిందని, ప్రజా--కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యము

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**
**నూతన ప్రభుత్వ ఆసుపత్రి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజలకు నాణ్యమైన, ఆధునిక వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు . అందుకు అనుగుణంగా మంచిర్యాలలో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ ఆసుపత్రి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని మంచిర్యాల ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవన నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు, సిబ్బంది, రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి కుటుంబానికి మెరుగైన వైద్య సేవలు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరిస్తూ ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ఆసుపత్రి పూర్తయితే మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలు, మెరుగైన చికిత్స ఒకేచోట అందుబాటులోకి వస్తాయని అన్నారు .మంచిర్యాల అభివృద్ధిలో వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే అన్నారు .ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల




అధికారులు, మంచిర్యాల మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల దాసు ఎన్నిక



**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల దాసు ఎన్నిక అయ్యారు . మంచిర్యాల జిల్లా ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలో నూతన జిల్లా కౌన్సిల్, కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో 53 మంది సభ్యులతో జిల్లా కౌన్సిల్, 21 మంది సభ్యులతో జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల దాసు ఎన్నిక కాగా, జిల్లా గౌరవ అధ్యక్షులుగా మిట్టపల్లి వెంకటస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కలిందర్ అలీ ఖాన్, జిల్లా అధ్యక్షులుగా ఎం.డి. అక్బర్ అలీ లు ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ముస్కే సమ్మయ్య, మిట్టపల్లి పౌలు, కార్యదర్శులుగా తోకల సరస్వతి, అఫ్రోజ్ ఖాన్, కోశాధికారిగా దాగం మల్లేష్ ఎన్నికైనట్లు మహాసభలో ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ఆఫీస్ బేరర్లను మహాసభ ప్రతినిధులు అభినందిస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేసి ఏఐటీయూసీని జిల్లాలో మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

## పైప్‌లైన్ లీకేజీకి తక్షణ పరిష్కారం

వార్డు ప్రజల ఇబ్బందులపై స్పందించిన కౌన్సిలర్ కార్తీక్



**ఆసిఫాబాద్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో గత కొన్ని రోజులుగా పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీరు వృథాగా పోతుండడంతో పాటు స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న 11వ వార్డు కౌన్సిలర్ రాపర్తి కార్తీక్ వెంటనే స్పందించి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బందితో కలిసి లీకేజీ మరమ్మతు పనులను చేపట్టించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కార్తీక్ మాట్లాడుతూ వార్డులో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు.లీకేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించడంతో 11వ వార్డు ప్రజలు కౌన్సిలర్ రాపర్తి కార్తీక్‌తో పాటు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

# సింగరేణి ఉద్యోగులకు 1.8 శాతం వీడీఏ పెరుగుదల

**సెప్టెంబర్ 1 నుంచి అమలు -- మూడు నెలల పాటు వర్తింపు**

**దేశవ్యాప్తంగా బొగ్గు రంగ ఉద్యోగులకు లాభం**




**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజాజ్యోతి)** :దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు మూడు నెలలకు ఒకసారి పెరిగే కరువు భత్యం (వేరియబుల్ డియర్ నెస్ అలవెన్సు --వి డి ఎ ) పెరిగింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ( ఎ ఐ సి పి --ఐ డబ్లు ) ఆధారంగా ఈసారి 1.8 శాతం వీడీఏ పెంపును ప్రకటించింది. దీంతో ప్రస్తుతం అమలులో ఉన్న 25.0 శాతం వీడీఏ 26.8 శాతానికి చేరుకుంది. పెరిగిన ఈ వీడీఏ 2026 సెప్టెంబర్ 1 నుంచి నవంబర్ 30, 2026 వరకు మూడు నెలల పాటు అమలులో ఉంటుంది. బొగ్గు గనుల వేతన ఒప్పందం (ఎన్ సి డబ్లు ఎ ) పరిధిలో పనిచేస్తున్న దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థల ఉద్యోగులందరికీ ఈ పెంపు వర్తించనుంది. ఇందులో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎన్ సి సి ఎల్ ) ఉద్యోగులు కూడా లబ్ధి పొందనున్నారు.

**వీడీఏ అంటే ఏమిటి.......?**

నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల ఉద్యోగుల కొనుగోలు శక్తి తగ్గకుండా ఉండేందుకు ప్రాథమిక వేతనంపై అదనంగా చెల్లించే కరువు భత్యాన్నే వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ అంటారు. ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి దీనిని సవరిస్తారు.సింగరేణి ఉద్యోగులకు ప్రయోజనం. సింగరేణిలో పనిచేస్తున్న 40 వేలాది మంది ఉద్యోగులకు ఈ 1.8 శాతం వీడీఏ పెంపు వల్ల నెలవారీ వేతనాల్లో పెరుగుదల కనిపించనుంది. సెప్టెంబర్ నెల వేతనం నుంచి సవరించిన వీడీఏ అమలులోకి రానుంది. ఉద్యోగ సంఘాల నాయకులు ఈ పెంపును స్వాగతిస్తూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల ఆర్థిక భారం కొంత మేర తగ్గుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ద్రవ్యోల్బణం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మరింత మెరుగైన వేతన సవరణలు అవసరమని వారు అంటున్నారు .

# ఎస్టీ హోదా కోసం మాలి సంఘం ఉద్యమ కార్యాచరణ

**జంతర్‌మంతర్ నిరసనకు మాలి సంఘం సన్నాహాలు**

**ఆసిఫాబాద్ ఆగస్టు 2 ప్రజా జ్యోతి** మాలి కులానికి ఎస్టీ హోదా కల్పించాలనే డిమాండ్‌తో చేపట్టనున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. కాగజ్‌నగర్ మండలం తిలక్‌నగర్‌లోని బీసీ భవన్‌లో ఆదివారం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు లేందుగూరి శ్యామ్‌రావు, ప్రధాన కార్యదర్శి వసంతరావు, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మోర్లే మొండి, ప్రధాన కార్యదర్శి వడుగూరి సాయి పాల్గొన్నారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించనున్న నిరసన, ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో సభ్యులను సమీకరించాలని సమావేశంలో నిర్ణయించారు. ఎస్టీ



హోదా సాధన కోసం సంఘ సభ్యులంతా ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అలాగే సభ్యత్వ నమోదు, ప్రజా చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, రానున్న ఉద్యమ కార్యక్రమాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేశారు. వివిధ జిల్లాల ప్రతినిధులు పలు సూచనలు, సలహాలు అందించారు.

# నూతన ఎస్సైకి కాంగ్రెస్ శ్రేణుల ఘన సత్కారం

**కెరమెరి, ఆగస్టు 2 ప్రజా జ్యోతి** కెరమెరి మండల నూతన ఎస్సై శ్రీకాంత్‌ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుజాయిత్ ఖాన్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజలకు సత్వర సేవలు అందిస్తూ, న్యాయపాలనను సమర్థవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మండలంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.నూతన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణతో పాటు ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగ్మారె శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజీద్



దేశ్‌ముఖ్, కాంగ్రెస్ నాయకులు రాథోడ్ శంకర్ నాయక్, రాథోడ్ సుదర్శన్, మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ జగన్నాథ్ రావు, మొహర్లే బాపురావు, దండుగుల శ్రీనివాస్, జాదవ్ ప్రకాష్, దేవిదాస్, గిడ్డప్ప, మహమ్మద్, వెంకటి, దిలీప్, నాగు పటేల్, రవూఫ్, మడవి రాజు, ముండే మహాదేవ్, రమేష్, దుర్గయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వసతి, పౌష్టికాహారం అందించాలి





**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల, 2 ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వసతి, పౌష్టికాహారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ మల్లికార్జున్, మండల విద్యాధికారితో కలిసి ఆదివారం సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థినుల ఆరోగ్య దృష్ట్యా పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారాన్ని నిరంతరం అందించాలని తెలిపారు. భోజనశాలను పరిశీలించి సమర్థవంతంగా వినియోగించుకోవాలని, విద్యాలయ ప్రాంగణంలో ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని చెన్నూరు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. విద్యాలయానికి వచ్చిన తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు మెరుగైన విద్య, భద్రత, వసతి, పోషకాహారం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, పోషకాహారం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అంతకుముందు చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మున్సిపల్ సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. తహసీల్దార్, సంబంధిత అధికారులతో కలిసి వార్డు నెం. 1, 8 లలో లబ్ధిదారుల ఇండ్లను సందర్శించి పథకం అమలు, లబ్ధిదారుల వివరాలు, అందిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. చెన్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించి, ఫిర్యాదులపై సమగ్ర విచారణ నిర్వహించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు పారదర్శకంగా అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తర్నం బాధ తీరేదెన్నడో?

**వంతెన నిర్మాణం పూర్తికాక ప్రజల అవస్థలు**

**మూడు మండలాలతోపాటు మహారాష్ట్రకు వెళ్లే వారికి ఇబ్బంది**

**తాజాగా కురిసిన వర్షాలతో బ్రిడ్జి మీదుగా వరద**

**రాకపోకలకు తీవ్ర అంతరాయం**

**కొరవడిన అధికారుల పర్యవేక్షణ**



**ఆదిలాబాద్ :** జాతీయ రహదారి 353-బీ విస్తరణలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలంలోని తర్నం వద్ద నిర్మిస్తున్న వంతెన పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నది. బేల మండలంలోని ఉపాసనాల నుంచి భోరజ్ వద్ద జాతీయ రహదారి 44కు కలిపేలా నేషనల్ హైవే అథారిటీ అధికారులు 353-బీ జాతీయ రహదారిని నిర్మిస్తున్నారు. రూ.194 కోట్లతో 33 కిలోమీటర్ల నిర్మాణంలో భాగంగా రెండు వరుసల రహదారితోపాటు తర్నం వంతెనల నిర్మాణం కొనసాగుతున్నది. వంతెన నిర్మాణం, కల్వర్టులు, ఏడు మీటర్లు ఉన్న రహదారిని పది మీటర్ల విస్తరణ వంటి పనులు చేపడుతున్నారు. 2024 మే నెలలో ప్రారంభమైన పనులు రెండు సంవత్సరాల్లో 2026 మే నెలలో పూర్తి కావాల్సి ఉంది. ఈ రహదారి మీదుగా భోరజ్, జైనథ్, బేల మండలాలతోపాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం కారణంగా వర్షకాలంలో మూడు మండలాలతోపాటు మహారాష్ట్రకు తమ పనుల కోసం వెళ్తే వారు ఇబ్బందులు పడుతున్నారు.

**వాహనాల రాకపోకలకు అంతరాయం**

తర్నం వంతెన పనులు రెండేళ్లుగా కొనసాగుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పిల్లర్లు వేసి స్లాబ్ వేయాల్సి ఉంది. ఇప్పటికే కేవలం పిల్లర్ల పనులు మాత్రమే పూర్తి చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి ప్రజా రవాణాకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాల్సిన నేషనల్ హైవే అథారిటీ అధికారులు పర్యవేక్షణ కొరవడింది. ఎన్‌హెచ్ కార్యాలయం ఆదిలాబాద్‌లో కాకుండా నిర్మల్‌లో ఉండడంతో అధికారులు అప్పుడప్పుడూ వస్తుంటారని స్థానికులు అంటున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి జైనథ్, భోరజ్, బేల మండలాల రైతులు వ్యవసాయ పనులు, పంటల విక్రయాలు స్థానికులు తమ రోజువారి అవసరాలు వైద్యం, విద్య, ఇతర పనుల కోసం ఈ రహదారి మీదుగా ప్రయాణం చేస్తుంటారు. ప్రజా, సరుకు రవాణాకు అంతరాయం కలుగకుండా నేషనల్ హైవే అధికారులు రూ.4.50 కోట్లతో తాత్కాలిక వంతెన నిర్మించారు. భారీగా నిధులు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జి వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు తక్కువ ఎత్తులో పైపులు వేసి నిర్మాణం చేశారు. దీంతో చిన్నపాటి వర్షానికి వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండగా రవాణాకు ఆటంకం కలుగుతుంది. సరుకులు రవాణా చేసే లారీలు నీటి ప్రవాహానికి ప్రమాదానికి గురై వంతెన కింద పడిపోయిన ఘటనలు గతేడాది చోటు చేసుకొన్నాయి. జిల్లాలో ఇటీవల కురుసిన వర్షాలతో వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించగా రాకపోకలు నిలిచాయి. అధికారులు స్పందించి వంతెన పనులు తొందరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన రైతు అదృశ్యం

**పనికి వెళ్తున్నానని చెప్పి.. తిరిగిరాని యాదవరావు**



**ఆసిఫాబాద్ ఆగష్టు 2 (ప్రజా జ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్** వాంకిడి మండలంలోని సోనాపూర్ గ్రామానికి చెందిన గిరిజన రైతు మేస్రం యాదవరావు అదృశ్యమయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం.. జూలై 27న పని ఉందంటూ గోయాగాం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన యాదవరావు తిరిగి ఇంటికి చేరుకోలేదు. బంధువులు, స్థానికులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు వాంకిడి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యాదవరావు ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులు కోరారు.

## శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో నిర్వహించిన శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూన శ్రీశైలం గౌడ్ ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ ముదిరాజ్, 296 డివిజన్ ప్రెసిడెంట్ జక్కుల మల్లేష్, కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్, ఉదయ్ గౌడ్, బాల్ రెడ్డి, నవీన్ గౌడ్, ఆకుల మల్లేష్, కావలి శివకుమార్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల :** రామంతాపూర్, శ్రీనగర్ కాలనీలోని భారత్ నగర్లో అత్యంత వైభవంగా జరిగిన రేణుకా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం లో ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరిపై ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అరుణ్ పటేల్ తో పాటు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంగ శోభా, మెంగ రవి, అరుణ్ సాయి, యస్ రామ్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్ కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.